క్లుప్తంగా

కష్టాల్లో తోడునీడగా...



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నేతలు

కుల్కచర్ల: కాంగ్రెస్ కార్యకర్తలను, నిరుపేద ప్రజలను కంటికి కనురెప్పలా కాపాడుకుంటామని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కామునిపల్లి నర్సయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో తోడు నీడగా నిలుస్తుందన్నారు. వారి వెంట కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి



అవగాహన కల్పిస్తున్న టీఏ లక్ష్మారెడ్డి

కొందుర్గు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం చౌదరిగూడ మండల కేంద్రంలో ఆయన ఓటు హక్కు ప్రాధాన్యతపై కూలీలకు అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ, కూలీలు పాల్గొన్నారు.

కార్మికులందరూ కలిసి పనిచేయాలి

మొయినాబాద్‌రూరల్: భవన నిర్మాణ కార్మికులు ఐకమత్యంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బొర్రా శంకర్, ప్రధాన కార్యదర్శి రవిసాగర్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరన్నపేట్ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న సెంట్రింగ్, భవన నిర్మాణ కార్మికులు ఎలాంటి సమస్యలకు లోనుకాకూడదని తెలిపారు. సెంట్రింగ్ యూనియన్‌లో ఉన్న సభ్యులందరూ ఎలాంటి సమస్యలు ఉన్నా సంఘం దృష్టికి తీసుకురావాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఐడీ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. మనందరం యూనిటీగా ఉంటేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు దర్శన్‌సాగర్, కోశాధికారి మానకర్‌సాగర్, బాలుసాగర్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, బాబుసాగర్, లక్ష్మీనారాయణ, సతీశ్‌సాగర్, పరమేశ్, మల్లేశ్ సాగర్, యాదయ్య, అంజయ్యసాగర్, నర్సింగ్ సాగర్, శ్రీధర్, ఆశోక్, ఆనంద్, నవీన్, ప్రభు సాగర్, అశోక్, మౌలానా, సాయిరాం, రాజు, ఆనప్ప, యాదయ్య, కాంతు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మామిడితోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: అకాలంగా కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమ్మదనం గ్రామంలో దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరిపంట, మామిడి తోటల రైతులు అధికంగా నష్టపోయారన్నారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, అన్నదాతలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ముబారక్, రాయికల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే సుస్థిర పాలన
మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

నందిగామ: బీజేపీతోనే దేశంలో సుస్థిరపాలన సాధ్యమవుతుందని వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించి నరేంద్ర మోదీని ప్రధాని చేయాలన్నారు.

ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి



బొంపల్లిలో వాహనదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి

వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు వెంట ఉండాలని పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొంపల్లిలో కార్డెన్ సెర్చ్ చేపట్టారు. వాహనాలను మైనర్లకు ఇస్తే తల్లిదండ్రులు, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సైబర్‌పరంగా జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సెర్చ్ కార్యక్రమంలో 75 వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, దోమ ఎస్ఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. – దోమ



సీజ్ చేసిన వాహనాలు

జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

అనంతగిరి: బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం వికారాబాద్ పట్టణం గంగారంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజలకు హామీలిచ్చి విస్మరిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి పేదవాడికి అందాయని తెలిపారు. పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించి ఢిల్లీలో మన గళాన్ని గట్టిగా వినిపించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పాటు పడే కాసానికి మనమంతా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, కౌన్సిలర్ అనంత్‌రెడ్డి, గోపాల్, రాములు, రామస్వామి, రమణ, నర్సింహులు, సీనియర్ నాయకులు మేక శేఖర్‌రెడ్డి, పాండు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి : గంగారంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

పరిగి: బహుజన వాదంతో ముందుకు వెళ్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ముకుందఅశోక్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని 1వ వార్డు మల్లెమోనిగూడలో బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ చేసిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. 5 నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విసుగొచ్చిందన్నారు. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే వారు చేసేది ఏమి లేదన్నారు. కార్యక్రమంలో మౌలాన పాల్గొన్నారు.



పరిగి: ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్

ప్రజల్లో భక్తిభావం పెరగాలి

వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విఠల్‌నాయక్

పెద్దేముల్: ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విఠల్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తట్టెపల్లి గ్రామ శివారులో ఉన్న దత్త త్రేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవ సందర్భంగా భక్తుల కోసం తన వంతుగా షెడ్ ఏర్పాటు చేస్తానన్నారు. అటవీ ప్రాంతంలో వెలసిన స్వామిని దర్శించుకునే భాగ్యం కలగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెలా అమావాస్య, పుణ్యంకు స్వామిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు కర్ణాటక, గానుగపురం దేవాలయాలకు వెళ్తారని గుర్తు చేశారు. మండలంలో ఎక్కడ దత్తత్రేయ స్వామి దేవాలయం ఉంటే తప్పకుండా తన వంతు సహకారం ఉంటుందన్నారు. తట్టెపల్లి ఎంపీటీసీ సభ్యుడు శంకర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు మల్లికార న్, బాబు షెట్టి తదితరులు పాల్గొన్నారు.



తట్టెపల్లి దత్తత్రేయ స్వామి ఆలయం వద్ద విఠల్ నాయక్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

మోమిన్‌పేట: దేశాభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యమని బీజేపీ మండల సీనియర్ నాయకుడు మల్లేశం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏన్కతలలో పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ అందాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, రవీందర్‌రెడ్డి, యాదయ్య, రమేశ్‌గౌడు, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

బొంరాస్‌పేట: మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు సుభాష్ మాదిగ ప్రచారం చేశారు. మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ కులాల్లోని 30 ఉపకులాల కల నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

తాండూరు రూరల్: బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు మాదిగ కోరారు. బుధవారం మండల పరిధిలోని కోత్లాపూర్, మల్కాపూర్, సంగెంకలాన్‌ల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను విస్మరించిన కాంగ్రెస్‌ను ఓడిస్తామన్నారు. బీజేపీతోనే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జగదీష్, ప్రవీణ్, రవి, ప్రకాష్, వెంకటప్పలు ఉన్నారు.

ధారూరు: దేశ ప్రజలు మెచ్చిన నేత మోదీ అని, మూడోసారి ఆయన్నే ప్రధానిని చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు పాండుగౌడ్ అన్నారు. బుధవారం ధారూరు మండలం నాగసమందర్, నాగారం, కేరెళ్లి, ధారూరు గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. దేశవ్యాప్తంగా సంవత్సరానికి రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయించిన ఘనత ప్రధానికే దక్కిందన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి, మండలాధ్యక్షుడు రమేశ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, అనిల్‌గౌడ్, మణికంఠరెడ్డి పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికారన్, నాయకులు

కాంగ్రెస్ అంటే కాలయాపన పార్టీ

పెద్దేముల్: కాంగ్రెస్ అంటే కాలయాపన చేసే పార్టీ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికారన్ విమర్శించారు. మాదిగలను విస్మరించిన ఆపార్టీని ఈ లోక్‌సభ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల రెగోండి, కొండాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఎమ్మార్పీస్ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామన్నారు. మోదీతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాట్లాడుతూ మాదిగలు బీజేపీకి అండగా నిలవాలన్నారు. 30 ఏళ్ల మాదిగల కల ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణను సాకారం చేయనున్న ప్రధాని మోదీకి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కో–కన్వీనర్ ఉమా శంకర్, సీనియర్ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. మిగిల్చిన నష్టం



షాద్‌నగర్ మార్కెట్‌యార్డులో వర్షం నీటిలో ధాన్యం బస్తాలు

- మార్కెట్‌యార్డుల్లో తడిసిన ధాన్యం
- ఈదురు గాలులకు నేలరాలిన మామిడికాయలు
- ఆదుకోవాలని రైతుల డిమాండ్
- పలుచోట్ల విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



నీటిలో ఉన్న ధాన్యాన్ని చాటతో తీస్తున్న మహిళా రైతు

షాద్‌నగర్: రెక్కలు ముక్కలు చేసుకొని రైతులు ఆరుగాలం కష్టపడ్డారు.. వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగు చేశారు. పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకొస్తే అకాలంగా కురిసిన వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. షాద్‌నగర్ మార్కెట్‌యార్డులో అమ్ముకునేందుకు తీసుకొచ్చిన 20వేల బస్తాల ధాన్యం వర్షానికి తడిసింది.

ప్రభుత్వం ఆదుకోవాలి



నాకు ఉన్న సుమారు ఐదెకరాల్లో వరిసాగు చేశాం. మూడు ట్రాక్టర్ల ధాన్యాన్ని మార్కెట్‌కు అమ్మేందుకు తీసుకొచ్చాం. వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

– భారతమ్మ, విఠ్యాల, షాద్‌నగర్

మార్కెట్‌కు భారీగా వరి

షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన రైతులే కాకుండా షాబాద్, నవాబ్‌పేట్, బాలానగర్, తదితర మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చారు. దీంతో మార్కెట్ ఆవరణలో ఎక్కడ చూసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. సుమారు 30వేలకు పైగా ధాన్యం బస్తాలతో పాటుగా ధాన్యం రాశులు మార్కెట్‌లో ఉన్నాయి.

రైతుల ఆశలపై నీళ్లు

ఈదురు గాలులతో మంగళవారం సాయంత్రం భారీవర్షం రావడంతో మార్కెట్‌లో ఉన్న రైతులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ధాన్యం కుప్పలు, బస్తాలపై కప్పేందుకు టార్పాలిన్లు లేక పోవడంతో ఇబ్బందులు పడ్డారు. చాలామంది రైతులు ధాన్యం తడిసిపోకుండా కాపాడుకునేందుకు ప్రయత్నించారు. అయినా భారీ వర్షం రావడంతో ధాన్యం తడిసిపోయింది.

మనోహర్‌రెడ్డీ.. దమ్ముంటే సవాల్ స్వీకరించు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు: ఆగస్టు 15 లోపు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుంటే ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని సవాల్ విసిరానని, దీనిపై ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాలేదని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నుంచి 6వ వార్డు వరకు, 24, 25వ వార్డులలో బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ గుండు పీర్ల ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో ఫైలెట్ మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో ఆగస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్టు వేసి చెబుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం ఇదే తరహా ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ గడువు లోపు ముఖ్యమంత్రి రుణమాఫీ చేయకపోతే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ విసిరానన్నారు. అయితే ఇప్పటి వరకు ఆయన సవాల్ స్వీకరించలేదన్నారు. సీఎం రేవంత్‌పై నమ్మకం లేకపోవడం వల్లే మనోహర్‌రెడ్డి స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరాదన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎంపీగా పనిచేసిన సమయంలో ఈ ప్రాంతానికి ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, మున్సిపల్ కౌన్సిలర్ సంగీతాఠాకూర్, మాజీ కౌన్సిలర్ నర్కుల నరేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

అలరిస్తున్న మల్లికార్జున నాటకం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని దుప్‌చర్లలో ఐదురోజులుగా ప్రదర్శిస్తున్న శ్రీమల్లికార్జున స్వామి వీధినాటకం అలరిస్తోంది. గత నెల 29 నుంచి రోజు విడిచి రోజు రాత్రి పూట ప్రదర్శిస్తున్న వీధినాటకాలు ఆకట్టుకుంటున్నాయి. మల్లికార్జునుడిగా ఉపసర్పంచ్ వెంకట్రాములు, గ్రామానికి చెందిన విద్యార్థినులు దీపిక, పౌర్ణమి, శృతి తదితరులు రంభ, ఊర్వసి, మేనక, తిలోత్తమ పాత్రల్లో నటించి అబ్బురపరిచారు. మాజీ సర్పంచ్ సుమిత్ర, నాటకోపాధ్యాయుడు కొత్తూరు వెంకటయ్యను పాత్రధారులు, గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ ప్రదర్శనకు హార్మోనియం నాగేశ్, తబలా హన్మంతురెడ్డి, చిన్న నర్సయ్యలు సహకారం అందిస్తున్నారు.

కాంగ్రెస్ గెలుపు తథ్యం

మోమిన్‌పేట: లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మొరంగపల్లి, మోమిన్‌పేటలలో పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఈ ఎన్నికల్లో గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, నాయకులు సురేందర్, మాజీ ఎంపీపీ ఓగ్గు మల్లయ్య, మాణయ్య, సుభాష్, చంద్రయ్య, మహంత్‌స్వామి, మల్లారెడ్డి , వేమారెడ్డి, వెంకట్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మా పాలనను కోరుకుంటున్నారు..

పరిగి: దేశంలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ గాలి వీస్తుందని కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రూప్‌ఖాన్‌పేట్, బాబాపూర్ తదితర గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు కేంద్రంలో కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తౌర్యనాయక్, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కండువాలు వేసి ఆహ్వానం

దౌల్తాబాద్: మండల కేంద్రానికి చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి తిరుపతిరెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రావు, ప్రమోద్‌రావు తదితరులున్నారు.

రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

కుల్కచర్ల: గిరిజనుల అభ్యున్నతి ఫలాలను పొందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాహుల్‌నాయక్, ఎస్టీ సెల్ మండల నాయకుడు విఠల్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా బుధవారం మండల పరిధిలోని హన్మానాయక్ తండా, సాల్వీడు దీప్లా నాయక్ తండాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గిరిజన ప్రజల అభ్యున్నతికి గతంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గిరిజనులకు ఎక్కడా కూడా ఎలాంటి పథకాలను అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : కాంగ్రెస్ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్‌లోని పలు వార్డుల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. అనంతరం మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్‌ను కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్ పాల్గొన్నారు.



పరిగి : రూప్‌ఖాన్‌పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మర్పల్లి: మండలంలో మరింత అభివృద్ధి జరగాలంటే చేవేళ్ల కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డినే గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయకుడు రాములుయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. కోట్‌మర్పల్లి మండలం కోట్‌మర్పల్లిలో బ్లాక్–2 అధ్యక్షుడు మల్కనెల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మధుకర్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

పార్టీలోకి చేరికలు

ధారూరు: మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మైనారిటీలు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా వాలీబాల్ అసోషియేషన్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరిన వీరికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే బీఆర్ఎస్ ధారూరు నాయకులు సైతం కాంగ్రెస్‌లో చేరగా.. వీరికి పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు బాబాఖాన్, ఇబ్రాహీం, కల్వ కిరణ్‌కుమార్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. కుక్కింద, కొండాపూర్‌కలాన్, నర్సాపూర్, గడ్డమీది గంగారం, నాగారం, అంపల్లి, గురుదోట్ల తదితర గ్రామాల్లో బుధవారం నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. పేదలకు భూములు, ఇళ్లు ఇచ్చిన కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మాజీ జెడ్పీటీసీ పట్లోళ్ల రాములు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బసప్ప, మహ్మద్ బాబాఖాన్, జి.నారాయణరెడ్డి, తోహెర్ హుస్సేన్, ప్రకాశ్, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



ధారూరు: కాంగ్రెస్‌లో చేరిన ధారూరు బీఆర్ఎస్ నాయకులు